RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 36 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29 మంగళవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గొర్రెలను ఎత్తుకెళ్లిన దుండగులను కఠినంగా శిక్షించాలి

● తుర్కయంజాల్ బీఎస్పీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (నగరనిజం) : గొర్రెలను ఎత్తుకెళ్లిన దుండగులను కఠినంగా శిక్షించాలని తుర్కయంజాల్ మున్సిపల్ బీఎస్పీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కోహెడలో రాసూరి శ్రీశైలం కురుమ గొర్రెల మంద వద్ద కాపాల కాస్తున్న వారి కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ నవీన్, అల్లుడు రావుల శ్రీకాంత్ లు మంద వద్ద కాపలాగా నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనంలో వచ్చి కాపలా కాస్తున్న నవీన్, రావుల శ్రీకాంత్ లను కత్తులతో దాడిచేసి 60 గొర్రెలను ఎత్తుకెళ్లారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ నవీన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత వారం రోజుల క్రితం ఇదే గ్రామంలో కోషిక నరసింహావి 30 గొర్రెలను ఎత్తుకెళ్లారు. సోమవారం బీఎస్పీ నాయకులు గొర్రెల మందలను, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరుసగా దొంగతనాలు జరుగుతున్న పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇందులో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థపై సామాన్యులకు విశ్వాసం నమ్మకం కలిగించేలా పోలీసులు పనిచేయాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ ఉపాధ్యక్షులు రాజు, కోహెడ సెక్టార్ అధ్యక్షుడు అంగదు కుమార్, 2 వ వార్డు అధ్యక్షులు రవికుమార్, సీనియర్ నాయకులు శ్యామ్, మల్లేశ్, రాఘవేందర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కందుకూరు ఆద్వర్యంలో

● వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్





కందుకూరు,ఏప్రిల్ 28(నగర నిజం): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు దేవరశెట్టి చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు గోపిరెడ్డి విజేందర్ రెడ్డితో కలసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ,వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల వివరాలను ఆయన వెల్లడించారు.ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2320,కామన్ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2300గా ధరను నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం సన్నరకాలకు ప్రతి క్వింటాల్‌పై అదనంగా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు. కనురాల కేంద్రం ఏర్పాటును మండలంలోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వపరంగా వచ్చే అన్ని రకాల పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ పిఎసిఎస్ సభ్యులు పొట్టి ఆనంద్,నర్ల నరసింహ,గౌర పర్వతాలు,సాద పాండురంగారెడ్డి, మేఘవత్ చంద్రు,మండల వ్యవసాయ అధికారి లావణ్య,ఏఈఓ రాజు,సంఘ కార్యదర్శి నిమ్మ యాదగిరి రెడ్డి,రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వేగివాడ బాలునికి గిన్నిస్ బుక్‌లో చోటు




ఏలూరు / నగర నిజం : ఏలూరు జిల్లా ,పెదవేగి మండలం వేగివాడకి గ్రామంకు చెందిన ఎం.స్టెయిన్స్ కు గిన్నిస్ బుక్ లో చోటు దక్కింది. ఏడో తరగతి చదువుతున్న స్టెయిన్స్ 2024 డిసెంబర్ ఒకటో తేదీన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి సంగీత కార్యక్రమం నిర్వహించారు. 18 దేశాల నుంచి 1046 మంది కీబోర్డ్ ప్లేయర్స్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న స్టెయిన్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నారు. స్టెయిన్స్, ఆ బాలుడు తల్లి గ్రేస్ ను పలువురు అభినందించారు.

## జవహర్‌నగర్‌లో139 వ మేడే వాల్ పోస్టర్ ఆవిష్కర ఏఐటిసి.సిపిఐ




నగర నిజం.. న్యూస్ ఏప్రిల్ 28..జవహర్ నగర్ లోని గిరి ప్రసాద్ నగర్ సిపిఐ ఆఫీసులో 139 వ మేడే దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ లోని.గిరి ప్రసాద్ నగర్ సిపిఐ ఆఫీసులో.గోడపత్రిక రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం భవన కార్మిక సంఘం కాప్రా మండల అధ్యక్షుడు కొండ సత్యం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ మాట్లాడుతూప్రపంచమంతా కార్మికులు జరుపుకునే ఏకైక దినోత్సవం మేడే దినోత్సవం అని నేడు ప్రపంచంలో నైనా భారత దేశంలోనైనా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని పనిచేసే ప్రదేశాలలో సమానత్వాన్ని కనీస వేతనాలు పొందుతున్నారంటే అది ఆనాడు కంపెనీ యాజమాన్యాలకు వ్యతిరేకంగా చికాగో నగరములు 16 గంటలు ఉన్న పని దినాన్ని తగ్గించాలని కోరుతూ చేసినా పోరాటం వల్లనే నేడు కార్మికులు ఇప్పుడున్న హక్కులను పొందాలని కానీ నేటి పాలకుల పనిగంటల దినాన్ని తగ్గించి కార్మికుల పైన పని ఒత్తిడి పెంచి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మేడే స్ఫూర్తితో ఇప్పుడున్న కార్మికులందరూ ఐక్యమత్యంగా కలిసి కార్మికుల యొక్క హక్కుల గురించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు నేడు అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ మేడే దినోత్సవం యొక్క స్ఫూర్తిని వక్రీకరిస్తూ కార్మికుల తిరిగి బానిసత్వ యుగం లో నడిచిన కులవృత్తులను పెంచి పోషిస్తున్నాయని దీనివల్ల ప్రజల మధ్య అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని దీనిని కార్మిక లోకం గ్రహించి మేడే స్ఫూర్తిని ప్రజలందరికీ తెలియజేసేలా మేడే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా భవన కార్మిక సంఘం సహాయ కార్యదర్శి దర్శనం యాదగిరి. గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ రాజు నాయక్. ఏ ఐ టి యు సి. గిరి ప్రసాద్ నగర్ నగర్ నాయకులు. ఎల్లయ్య .శ్యామ్ దాస్ .నాని. కొండసూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

### - పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ -

● ప్రజలు మళ్లీ కేసీఆర్ ను సీఎం గా చూడాలనుకుంటున్నారన్న సత్యనారాయణ గౌడ్

● కేసీఆర్ సభకు జనం అంచనాలకు మించి వచ్చారని వ్యాఖ్య

● వరంగల్ సభ గ్రాండ్ సక్సెస్ అయిందన్న సత్యనారాయణ గౌడ్





రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(నగరనిజం ప్రతినిధి):రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. ప్రజలు మరోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ లో మీడియాతో మాట్లాడిన సత్యనారాయణ గౌడ్...వరంగల్ వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చాలా రోజుల తర్వాత కేసీఆర్ నిర్వహించిన ఈ సభకు జనం అంచనాలకు మించి హాజరయ్యారని అభిప్రాయపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగెత్తి పోయారన్న సత్యనారాయణ గౌడ్.... ప్రజలు కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నారని అభిప్రాయపడ్డారు.వరంగల్ సభకు లక్షలాదిగా జనం తరలి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ సభాస్థలి వేదిక పూర్తిగా నిండిపోవడం కాకుండా దాదాపు పది కిలోమీటర్ల మేర జనం రోడ్లపై నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు. వరంగల్ సభకు జనం భారీగా తరలి వస్తారని భావించే తాము ఉదయమే వరంగల్ కు చేరుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పై ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని, ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆప సోపాలు పడుతోందని అభిప్రాయపడ్డారు. మరోవైపు హైడ్రా దుందుడుకు చర్యలతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని, సామాన్య ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని సత్యనారాయణ గౌడ్, అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విసుగెత్తిపోయి కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పరితపిస్తున్నారని దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ వేదికగా ఆదివారం నాడు జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనం లక్షలాదిగా తరలి వచ్చారని ఆయన చెప్పారు. కేసీఆర్ కు బ్రహ్మరథం పట్టిన లక్షలాదిమంది ప్రజానీకం సభా వేదికపై కేసీఆర్ ను చూడగానే సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా సరే బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ విశ్వాసం ప్రకటించారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

● రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

● తొర్రూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రంగారెడ్డి,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం ) : వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని తొర్రూరు గ్రామంలో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో ఎక్కువ తూకం తూకం వేసి రైతులను మోసం చేస్తే సహించేది లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 భోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులు విక్రహించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే రశీదులు ఇవ్వాలని, ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఏ - గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ - గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ ఎంపీపీ మల్ రెడ్డి యాదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు జక్క కృష్ణారెడ్డి, చాపల యాదగిరి, మాజీ కౌన్సిలర్ శివలింగం గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, డీసీఎంఎస్ అధికారులు, రంగారెడ్డి జిల్లా మేనేజర్ రామకృష్ణ రాజు,రఘుపతి,పల్లవి, పార్వతి ,సూపర్వైజర్స్, నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు, బలవంథ్ రెడ్డి, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

● ప్రజావాణి కార్యక్రమానికి 51 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం ) :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (51) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 16, ఇతర శాఖలకు - 21, మొత్తం 51 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- సీఐటీయూ మండల కన్వీనర్ సీఎచ్.బుగ్గరాములు
- ఎలిమినేడులో మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం ) : కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాసేందుకు ప్రయత్నం చేస్తోందని సీఐటీయూ మండల కన్వీనర్ సీఎచ్.బుగ్గరాములు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మేడే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ... 1886 సంవత్సరంలో అమెరికాలోని హేమార్కెట్ లో ఎంతోమంది కార్మికులు తమ రక్తాన్ని చిందించి 8 గంటల పని దినాన్ని సాధించుకున్న సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో అనేక పోరాటాలు చేసి కార్మిక హక్కులను సాధించుకున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాయాలని చూస్తుందని ఆరోపించారు. నాటి కార్మిక వర్గం చేసిన పోరాటాల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి కార్మికుడు పోరాడాలని పేర్కొన్నారు. కార్మికుల హక్కులకు నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ ల రద్దుతోపాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పోచయ్య, స్వామి, దేవయ్య, నరసింహ, మల్లమ్మ, అండాలు, బుచ్చమ్మ, శారదమ్మ, కళమ్మ, రాములమ్మ, జంగమ్మ, సుగుణమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు చిన్న పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలి

- ఆకుల మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కలమ్మ రాజు



కందుకూరు,ఏప్రిల్ 28(నగర నిజం) : గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు వారి చిన్న పిల్లలను అంగన్వాడీ పాఠశాలల్లో చేర్పించాలని ఆకుల మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కలమ్మ రాజు సూచించారు.ఆకుల మైలారం గ్రామపంచాయతీలోని పంజగూడ అంగన్వాడి సెంటర్లు గ్రాడ్యుయేషన్ 'డే' సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలమ్మ రాజు పాల్గొని మాట్లాడుతూ, చిన్నపిల్లలను చిన్ననాటి నుండి అంగన్వాడి పాఠశాలలో చేర్పించి చదువులతోపాటు ఆటపాటలు నేర్పించి సమాజంలో మంచి నడవడిక నేర్పించాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు.పిల్లల ఎదుగుదల ప్రవర్తన అన్ని చిన్ననాటి నుండి నేర్చుకుంటేనే పెద్దయ్యాక తల్లిదండ్రులకు పేరు తేవడమే కాక దేశానికి ఆదర్శం పంతులు అవుతారని ఆమె పేర్కొన్నారు. సన్మార్గంలో చిన్ననాటి నుండి నడిపించినప్పుడు మాత్రమే అది సాధ్యపడుతుందని మార్గమధ్యంలో ఎవరైనా చెడు అలవాట్లకు లోనైతే చాలా కష్ట,నష్టాలను భరించాల్సి వస్తుందని ఆమె తెలియజేశారు.కావున మన గ్రామంలో ఉన్న చిన్న పిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ఆలోచింపజేసుకొని వారిని అంగన్వాడి పాఠశాలల్లో చదువుల నిమిత్తం జరిపించాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఐదు సంవత్సరములు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ 'డే'నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.మాజీ ఎంపిటిసి కరుణశ్రీ సురేష్,అంగన్వాడి టీచర్లు పుష్పలత,వనజ,లక్ష్మి,జ్యోతి గర్భిణీ స్త్రీలు,తల్లులు,కిషోర బాలులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకు ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించాలి


- ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.యాదయ్య
- యాచారంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం ) : అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని డిఎస్ఆర్ గార్డెన్ లో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... గ్రామాలలో రైతుల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఏదైతే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని చెప్పి నేటివరకు కూడా ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. పేరుకు మాత్రమే నియోజవర్గానికి 2500 ఇండ్లు ఇస్తానని ఏ ఒక్క కుటుంబానికి ఒక్క ఇల్లు ఇవ్వకుండా గ్రామానికి 5 నుంచి 10 మంది పేర్లు రాసి వచ్చాయని హడావిడి చేస్తున్నారూ తప్ప ఇప్పటివరకు ఏ ఒక్కరికీ ఇండ్లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, అర్హులైన వారందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని కోరారు. గ్రామాలలో భూ సమస్యలు, రేషన్ కార్డులు, రోడ్ల సమస్యలు, డ్రైనేజీ, ఇతర సమస్యలతో ప్రజలంతా నానా అగచాట్లు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఫార్మాసిటీ రైతులకు, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మే మొదటి వారంలో ఫార్మాసిటీపై ప్రణాళిక రూపొందించి పెద్ద ఎత్తున రైతులందరిని సమీకరించి ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని కోరారు. భూ ఫార్మా రైతులకు 500 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు డి.పెద్దయ్య, ఎంజె.వినోద్ కుమార్, కావలి జగన్, పిరాటి వెంకటయ్య, లాజర్, విప్లవ్ కుమార్, బాలరాజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండల పరిధిలోని చిదేడ్ గ్రామానికి చెందిన సంగం మహేష్ కు రూ.45000 రూపాయలు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. త్వరలో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలను అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. కాబట్టి ప్రజలంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లెకున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్, కుమార్, హరి, ఎంఎన్ఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి



- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (నగరనిజం) : గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన కురుమ, యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కురుమ, యాదవ సంఘం భవనానికి నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రూ.10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే పంచాయితీ రాజ్ డీఈకి ఎస్టిమేషన్ వేయాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటి పడిందని ఆరోపించారు. నేడు కాంగ్రెస్ హయంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. దాంతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కురుమ, యాదవ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి, కురుమ, యాదవ సంఘం అధ్యక్షుడు మహేందర్, బీరప్ప, చంద్రయ్య, రాజు, బాలరాజ్, శివ, శంకర్, యాదగిరి, శివ, వెంకటేష్, రంజిత్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






కందుకూరు,ఏప్రిల్ 28(నగర నిజం) :రంగారెడ్డి జిల్లాలో భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూరులోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ఆర్ఓఆర్ అప్డేట్ చేసే అవకాశం లేదని,భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని అన్నారు.మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు.అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని,భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు.సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని,ఒకవేళ చేయలేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని కలెక్టర్ అన్నారు.ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని,భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని,కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో,కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు.మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అసైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రైతులకు,ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా నరసింహారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు ఉప తహశీల్దార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి,ఏనుగు జంగారెడ్డి,ప్రజా ప్రతినిధులు,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్తున్న పెద్దలు సుల్తాన్ సాబ్ ని సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు



అందోల్, ఏప్రిల్ 28(నగర నిజం)సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామం నుండి జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నాయకులు సుల్తాన్ సాబ్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించిన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ రాయికోడ్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు హపిజ్ పటేల్ ఘనంగా సన్మానించి వారికీ ఆదేవుడు అల్లా దయతో వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని తెలుపటం జరిగింది

# గ్రామ యువ నాయకులు దత్తు పాటిల్ జన్మదిన ఘనంగా వేడుకలు




(నగర నిజం) ఏప్రిల్ 28 రాయికోడ్ మండల కేంద్రంలో హుల్గెరా గ్రామ యువ నాయకులు దత్తు పాటిల్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని దీవించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీమ్ పటేల్ యూత్ ప్రెసిడెంట్ అంజి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పిఎస్ఎస్ పెద్ద మునగాల హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ఖమ్మం: ఏప్రిల్ 28, ( నగర నిజం బ్యూరో ): కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 1999 - 2000 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు అపూర్వమైన సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. మొదటిగా జడ్పీఎస్ఎస్ పెద్దమునగాల హైస్కూల్ నందు సరస్వతి దేవత విగ్రహానికి పూలమాలలు వేసి వందేమాతర గీతం ఆలపించడం జరిగింది అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అమూల్యమైన సందేశాలు, ఉపాధ్యాయులను విద్యార్థినిన విద్యార్థులు శాలువాలతో సన్మాన కార్యక్రమం తదనంతరం తేనెటీ విందులతో విద్యార్థినీ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం. ఆటపాటలతో సందడి, 25 సంవత్సరముల నాటి జ్ఞాపకాలను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ ఆనంద ఉత్సవాలలో మునిగితేలారు. అదే విధంగా అదే తరగతికి బ్యాచ్ కి చెందిన మృతిచెందిన విద్యార్థినీ విద్యార్థులను గుర్తు చేసుకుంటూ వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు వారి వారి అపూర్వ అనుభూతులను ఆనాటి విషయాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు కుమారస్వామి అమృతా దేవి బండారుపల్లి వెంకటేశ్వర్లు గాయత్రీ దేవి జాఫర్ వెంకన్న జయరాజు ప్రస్తుత పెద్ద మునగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బొడ్డు కృష్ణయ్య ఆనాటి అటెండర్ శేషయ్య, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు జేఈఈ మెయిన్స్ ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు హ్యాట్రిక్ సాధించినందుకు విజయోత్సవ ర్యాలీ రోగులకు ఫ్రూట్స్ పంపిణీ మానసిక వికలాంగులకు పండ్ల పంపిణీ నగదు సహాయం





ఖమ్మం: ఏప్రిల్ 28, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం : దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్ ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు హ్యాట్రిక్ గా 2023, 2024 2025 సంవత్సరాలకు మన హైదరాబాద్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు సాధించడం జరిగింది మరియు ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా 100 లోపు 10 మంది విద్యార్థులు , 500 లోపు 31 మంది విద్యార్థులు ,1000 లోపు 40 మంది విద్యార్థుల తో పాటు వివిధ క్యాటగిరి లో ఒక్క హైదరాబాదు నుంచి వందలోపు 46 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం జరిగింది . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మన ఖమ్మం పట్టణం నందు సోమవారం రోజు ఉదయం 9 గంటలకు శ్రీ చైతన్య విద్యా సంస్థల జిఎం గౌరవనీయులు నాగేంద్ర మరియు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం రవి కుమార్ ల ఆధ్వర్యంలో నయాబజార్ సెంటర్ నుండి భారీ మోటార్ సైకిల్ మరియు కార్ల ర్యాలీ దాదాపు 1000 మంది హైదరాబాద్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఖమ్మం పట్టణానికి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు హైదరాబాద్ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన ఏజీఎంలు డీన్లు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తో నిర్వహించడం జరిగింది . ఉదయం 10 గంటల 45 నిమిషాలకు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్స్ కు పండ్ల పంపిణీతో పాటు అన్నం ఫౌండేషన్ లో ఉన్న అనాధలు మరియు మానసిక వికలాంగులకు పండ్ల పంపిణీ తో పాటు నగదు సహాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఖమ్మం పట్టణ పుర ప్రజలకు తల్లిదండ్రులకు , శ్రీ చైతన్య హైదరాబాద్ కుటుంబ సభ్యులకు మరియు పాత్రికేయ మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చేగూర్ హనుమాన్ దేవాలయానికి 9 లక్షల భారీ విరాళం. ఇచ్చిన శంషాబాద్ మాజీ జడ్పీటీసీ నిరటి తన్వి రాజు ముదిరాజ్

● కృతజ్ఞతలు తెలిపిన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 28 నగరనిజం: నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న హనుమాన్ దేవాలయానికి శంషాబాద్ మండల తాజా మాజీ జడ్పీటీసీ నిరటి తన్వి రాజు ముదిరాజ్ గారు 9 లక్షల భారీ విరాళాన్ని చేగూర్ గ్రామ ప్రజలకు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ హనుమాన్ దేవాలయానికి విరాళం అందజేయడం ఆనందంగా ఉంటుందని అన్నారు , చిరంజీవి ఆంజనేయుడు అతిబలవంతుడు ఆయన దేవాలయ నిర్మాణనికి సహాయం చేయడం ఎన్నో జన్మల సుకృతమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లికట్టె కృష్ణయ్య చేగూర్ రేషన్ డీలర్ శ్రీనివాస్ గౌడ్ , ఎంపీ రాజు గౌడ్ , మంకల శ్రీశైలం , యం భాస్కర్ గౌడ్ , ఆవుల శివశంకర్, పబ్బే నరేందర్ , పబ్బే రవితేజ , అన్నారం నర్సింహా గౌడ్ , రాఘవేందర్ గౌడ్, వెంకట్ చారి , నరేష్ ముదిరాజ్ , మంగలి మహేష్ , మంగలి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం: ఏప్రిల్ 28, ( నగరనిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా పెద్దతండా గోడౌన్ లను మరియు ముత్తగూడెం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు.గోడౌన్ మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు.రిజిష్టర్ లోని నిల్వలకు భౌతిక నిల్వలకు ప్రతి రోజు లెక్కలు సరి చూసుకోవాలని సూచించారు గోడౌన్ పరిసరాలను తిలకించి పలు సూచనలు చేశారు.

# ఎస్.బి.పల్లి గ్రామంలో బీరప్ప పండుగకు శంషాబాద్ డిసిపికి ఆహ్వాన పత్రిక అందజేసిన బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మే సత్యనారాయణ, కురుమ సంఘ అధ్యక్షులు ఎమ్మె అజయ్.



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 28 నగర నిజం కొత్తూరు మండలంలోని ఎస్.బి.పల్లి గ్రామంలో జరిగే బీరప్ప పండుగ మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ, కురుమ సంఘ అధ్యక్షులు ఎమ్మె అజయ్ శంషాబాద్ డిసిపి రాజేష్‌లి కు అందజేశారు. బీరప్ప పండుగ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు పదివేల మంది భక్తులు హాజరవుతారని అందుకు తగిన బంధవస్తు ఏర్పాటు చేయాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా డిసిపి సానుకూలంగా స్పందిస్తూ బీరప్ప పండుగ అవసరమైన పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తామని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటును కూడా చేసుకుంటామని డిసిపి కి తెలిపినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మే సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# యూత్ కాంగ్రెస్ దేవరకద్ర అసెంబ్లీ సెక్రటరీగా కుమ్మరి బాలు నియామకం



ఏప్రిల్ 28,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా కౌకుంట్ల మండలానికి చెందిన కుమ్మరి బాల్ రాజు(బాలు)ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బాల్ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించిన మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని మీడియా కు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ముమ్మరంగా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్

● మే 1వ తేదీ నుండి జూన్ 6 వరకు 33 జిల్లాలలో స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులు



హైదరాబాద్ ఏప్రిల్ 28 (నగరనిజం న్యూ స్): తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని అన్ని స్టేడియాల్లో మరియు 33 జిల్లాలలో మే 1వ తేదీ నుండి జూన్ 6 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి తెలిపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు 2025 పోస్టర్ రిలీజ్ మరియు క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు యువకులు క్రీడాకారులు విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా ఈ వేసవి శిబిరాలు ఉన్న నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉచితంగా యోగ మరియు జుంబా డాన్స్ లలో శిక్షణ ఇవ్వబోతున్నట్లు వివరించారు. గతంలో కంటే ఎక్కువ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా కాకుండా గతంలో కేవలం జిల్లా కేంద్రాలకు పరిమితం అయినా ఈ వేసవి శిక్షణ శిబిరాలను ఈసారి పలు పట్టణ కేంద్రాల్లో కూడా నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ వేసవి శిబిరాల్లో వివిధ క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారికి గౌరవ వేతనం పెంచబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనబోతున్న క్రీడాకారులు విద్యార్థులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని వారి సమాచారాన్ని భవిష్యత్తులో క్రీడా అవసరాలకు వినియోగించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ ప్రవేటు సంస్థలు అందించే వేసవి శిక్షణ శిబిరాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు క్రీడాకారులకు అందుబాటులో లేకుండా ఉన్నాయని స్పోర్ట్స్ అథారిటీ అందించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు అందరికీ అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ముమ్మరంగా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ శిబిరాల్లో పాల్గొంటున్న క్రీడాకారుల సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నామని ఆయన తెలిపారు.అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారి వివరాలను కూడా ఆన్ లైన్లో పొందుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి సోనీ బాలాదేవి డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ కాన్సర్ నిర్మూలన దిశగా హెచ్పీవీ టీకా ఒక కీలకమైన అడుగు: డా. చినబాబు సుంకవల్లి

● ప్రతి అమ్మాయి హెచ్పీవీ టీకా తీసుకోవాలి: గ్రేస్ క్యాన్సర్ ఫౌండర్




హైదరాబాద్, ఏప్రిల్ 28 (నగరనిజం న్యూ స్): క్యాన్సర్ పై విజయం సాధించేందుకు విద్య, ప్రాథమిక నిర్ధారణ, చికిత్స, పునరావాసం మరియు పరిశోధన ద్వారా కృషి చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బెంగళూరు ఆధారిత సంస్థ మ్యాక్సిమస్ ఇండియాతో కలిసి, క్యాన్సర్ నిర్మూలన లక్ష్యంగా ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ ప్రయత్నంలో భాగంగా కర్నాటక రాష్ట్రం,దేవనగిరి లోని మయూర్ గ్లోబల్ స్కూల్ లో ఉచిత హెచ్పీవీ టీకాలు మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించింది .ఈ శిబిరంలో 350 మంది బాలికలకు హెచ్పీవీ టీకాలువేశారు, అలాగే 200 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. హెచ్పీవీ టీకా ద్వారా గర్భాశయ కాన్సర్ సహా హెచ్పీవీ సంబంధిత క్యాన్సర్లను గణనీయంగా తగ్గించవచ్చు. టీకా ద్వారా నిర్దిష్ట హెచ్పీవీ వైరస్ రకాల నుంచి రక్షణ లభించి, భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో క్యాన్సర్ కేసులు నివారించబడతాయి.ఈ కార్యక్రమం సామూహిక చొరవ ద్వారా క్యాన్సర్‌ను ఎదుర్కోవడం ఎంత ముఖ్యమో ప్రతిపాదించింది. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు మ్యాక్సిమస్ ఇండియా మధ్య జరిగిన ఈ భాగస్వామ్యం, ప్రజారోగ్యానికి చేసిన నిబద్ధతకు ఒక మైలురాయి గా నిలిచింది. ఈ ప్రయత్నం కేవలం అవగాహన పెంచడం మాత్రమే కాకుండా, సమాజాన్ని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములను కూడా చేసింది.హైదరాబాద్ లో విడుదల చేసిన ప్రెస్ నోట్లో, డా. చినబాబు సుంకవల్లి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ స్థాపకుడు, సీనియర్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, యశోదా ఆసుపత్రుల క్లినికల్ డైరెక్టర్, ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు: "లిప్రతి అమ్మాయి బాల్యంలోనే హెచ్పీవీ టీకా తీసుకోవాల్సిందే. మనమందరం కలిసి ఈ రక్షణ కవచాన్ని అందిద్దాం," అని గర్భాశయ క్యాన్సర్ నివారణలో టీకాల పాత్రను ప్రాధాన్యంతో వివరించారు.కర్నటక ప్రభుత్వ అధికారి పి.ఎన్. లోకేశ్ ఆరోగ్య కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంత కీలకమో ప్రస్తావించారు.మ్యాక్సిమస్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు కంట్రీ హెడ్ ప్రవీణ భీమవరపు ముందస్తు జాగ్రత్తల ప్రాధాన్యాన్ని వివరించారు. ఆరంభంలోనే జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్‌ను గణనీయంగా తగ్గించవచ్చు అని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలను ప్రభావితం చేస్తున్న గర్భాశయ కాన్సర్‌ను నివారించడంలో హెచ్పీవీ టీకా కీలకమని ఆమె వివరించారు.ఈ కార్యక్రమం క్యాన్సర్ లేని భారత్ దిశగా ఒక చిన్న మరియు మొదటి అడుగు కానీ ఎంతో ప్రాధాన్యమైన అడుగు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు మ్యాక్సిమస్ ఇండియా భాగస్వామ్యం భవిష్యత్ ఆరోగ్య కార్యక్రమాలకు ఒక ఆదర్శంగా నిలుస్తోంది అని వక్తలు తెలిపారు

# మధుగురు అక్షర యజ్ఞం ప్రచార సంచికను ఆవిష్కరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి ఏప్రిల్ 28 (నగరనిజం న్యూ స్)బీభూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారము నిర్వహించిన ఉద్యోగమేళాలో మధుగురు అక్షర యజ్ఞం ప్రచార సంచికను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అక్షర యజ్ఞం నిర్వహకులు రౌతు.మధూకర్ పిల్లలకు ఉన్న చదువులు –పెద్దలకు ఉపాధి మార్గాలు అందించాలనీ జూకల్ గ్రామ కేంద్రంగా ఈ విద్యా వికాస కార్యక్రమాన్ని నిర్వహించబడు తున్నదని తెలిపారు.అక్షర యజ్ఞంలో భాగంగా మధుగురు ఇన్నోవేషన్ కేంద్రాలలో యువత, మహిళలకు ఉద్యోగానికి కావాల్సిన ప్రావీన్యాలని, నైపుణ్యాలని పెంపొందించడం,వ్యాపారానికి కావాల్సిన వనరులను అందించబడునని పూర్తి వివరాలకు 9441226834 ,9491504405 లో సంప్రదించ గలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,జిల్లా ఎస్ .పి కిరణకరే ,జూకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పోలోజు సంతోష్,ఎలమాద్రి భద్రయ్య గార్లు పాల్గొన్నారు.

# ప్రచాంతంగా ముగిసిన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష




(నగర నిజం)ఏప్రిల్ 28 సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది అని పరీక్షల నిర్వహణ అధికారి కైరత్ అలీ చెప్పడం జరిగింది.ఉదయం జరిగిన ఆరవ తరగతికి 117మంది విద్యార్థులకు 106మంది విద్యార్థులు అనగా తొంబై శాతం, మధ్యాహ్నం జరిగిన ఏడవ తరగతి కీ 26 మంది కీ 21మందికి ఎనిమిదవతరగతికి 29మందికి 27మంది, తొమ్మిదవ తరగతికి 14మందికి 12మంది హాజరు కావడం జరిగింది.

# -భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

● శంషాబాద్ (మం) లోని కవేలిగూడ ఎం ఎం గార్డెన్స్ లో భూభారతి అవగాహన సదస్సు

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్









రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(నగరనిజం ప్రతినిధి):రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. రైతులతో పాటు సామాన్య ప్రజనికం భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 నేపథ్యంలో సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవేలిగూడ ఎం ఎం గార్డెన్స్ వేదికగా ఎమ్మార్వో రవీందర్ దట్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో పాటు సామాన్య ప్రజానీకానికి భూభారతి చట్టం వల్ల కలిగే లాభాలను గూర్చి వివరించారు. తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ చట్టాల్లో ఉన్న లొసుగుల కారణంగా భూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇవి ఒక్కో సందర్భంలో హత్యలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రెవెన్యూ చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం 2025 ను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. భూభారత్ చట్టంతో రెవెన్యూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై రైతులతోపాటు సామాన్య ప్రజానీకం అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రకాష్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. భూభారత్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, శంషాబాద్ ఎంపీడీవో, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి,శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, చిన్న గోల్కొండ సహకార బ్యాంకు చైర్మన్ దవణాకర్ గౌడ్, శంషాబాద్ సహకార బ్యాంకు చైర్మన్ ముద్దం మల్లారెడ్డి, మల్కారం మాజీ సర్పంచ్ కొత్త మాధవి యాదగిరి రెడ్డి, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారీ, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ ప్రభు సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనే గౌని శ్రీకాంత్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శివాజీ తదితర నాయకులు కార్యకర్తలతో పాటు రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సిఐ






శంకర్పల్లి ఏప్రిల్ 28(నగర నిజం)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో సోమవారం ఎస్ జిపి విలేజ్ ప్రీమియర్ లీగల్ సీజన్ - వన్ క్రికెట్ టోర్నమెంట్ ను మున్సిపల్ కమిషనర్ యోగేష్, సిఐ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ప్రసాద్( బిట్టు), హరీష్ రెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు పాపిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నందు, శివకుమార్, రాజు, శ్రీనివాస్, మల్లేష్, ప్రతాప్, వెంకటేష్, మోహన్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,28,(నగర నిజం): మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థులనారు సోమవారం కీర్తిశేషులు ఉప్పల తారబాయి పెద్ద ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కీర్తిశేషులు తారాబాయి చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ బాబు, నంగునూరి సత్యనారాయణ, కొమురవెల్లి సుధాకర్, అయిత సత్యనారాయణ, లయన్ మల్లేశం గౌడ్, కైలాస ప్రభాకర్,దొంతుల సత్యనారాయణ, ఆదిమూలం నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,28,(నగర నిజం): మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థులనారు సోమవారం కీర్తిశేషులు ఉప్పల తారబాయి పెద్ద ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కీర్తిశేషులు తారాబాయి చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం ఉప్పల మెట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, వేణు ,రమేష్ యాదవ్, శ్రీనివాస్ చారి, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి
- విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలి
- మహిళా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 28 నగరనిజం : మహిళా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో ఎస్పీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రత, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అనంతరం స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, నిర్వహణలో మెరుగుదల కోసం అవసరమైన సూచనలు అందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను గమనించి, వేగవంతమైన పరిష్కారం అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఉమెన్ పోలీస్ స్టేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు న్యాయం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, డ్యూటీ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజలతో స్నేహం గా వ్యవహరించి, మహిళల సంబంధిత సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో విచారించి, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివ చంద్ర , %ఔా×% రాణి,స్రవంతి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 28 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ కి చెందిన పాశం మల్లేష్ కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 34,000/- చెక్కును కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం కృష్ణ,కుమ్మరి సురేష్,గణిభై, కూన ప్రవీణ్ గౌడ్,ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్




షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 28 నగర నిజం వరంగల్ లోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన హుస్నాబాద్ మరియు ఇతర కార్యక్రమాల ఏర్పాటులో చేయాల్సిన కొన్ని పనులను చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పిన పనిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దగ్గరుండి పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే మరిన్ని కార్యక్రమాల ఏర్పాటులో చురుకుగా పాల్గొనలని అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.

# ప్రజావాణి హాల్ నందు బార్ అండ్ రెస్టారెంట్ డ్రా కార్యక్రమం ద్వారా కేటాయింపు నిర్వహించడం జరుగుతుందని

- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి
- సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు



మెదక్ బ్యూరో/ నగర నిజం: , 28 ఏప్రిల్ 2025మెదక్ పట్టణంలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణ లాటరీ ద్వారా ఎంపికకు సంబంధించిన వివరాలను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలియజేస్తూమెదక్ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా మూతబడి ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ కు రీ నోటిఫికేసన్ ఇవ్వడం జరిగిందని తద్వారా బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణకు 20 దరఖాస్తులు వచ్చాయని రేపు అనగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రజావాణి మీటింగ్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ అధ్యక్షతన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణకు లాటరీ ద్వారా కేటాయింపులు జరుగుతున్న సందర్భంలో దరఖాస్తుదారులు మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి రేపు ఉదయం 10:30 గంటలకల్లా హాజరు కావాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.



**మెదక్ బ్యూరో /నగర నిజం: కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్, డిఆఓ రాధా కిషన్, అధికారులు**

# ప్రజావాణికి 43 ఫిర్యాదులు

- ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు.



మెదక్ బ్యూరో/నగర నిజం: ఐ సి సి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ




శంకర్పల్లి. ఏప్రిల్ 28( నగర నిజం). సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఈరోజు శంకర్పల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ప్రపంచ కార్మికులందరూ ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువస్తున్నారని స్వాతంత్రం కంటే ముందు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దీని ద్వారా కార్మికుల హక్కులు నొక్కి వేస్తున్నారని అన్నారు ఎనిమిది గంటల పని విధానం కోసం కొంతమంది కార్మికులు ప్రాణ త్యాగం చేశారని కానీ నేటి మన పాలకులు ఎనిమిది గంటల పని విధానానికి బదులు 12 గంటలకు పొడగిస్తున్నారని ఇది కార్మికులను బానిసత్వంలోకి నెట్టడమే అని అన్నారు రాబోయే రోజులలో మేడే స్ఫూర్తితో పాలకవర్గాలపై అనేక పోరాటాలు చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్లా రమేష్ ఉపాధ్యక్షులు సత్యం మోహన్ కోశాధికారి రాములు బుచ్చయ్య రవి నరసింహులు రామచందర్ మానయ్య శ్రీకాంత్ కన్నా కిష్టయ్య అజీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లతో సమావేశం

- ధాన్యం ను వెంటనే దించుకొని టాబ్ లో ఎంట్రీ చేయాలి
- లారీ ల కోసం ఎదురు చూడకుండా ట్రాక్టర్ ల ద్వారా ధాన్యం రవాణా చేయించండి
- రైస్ మిల్లర్లకు, నిర్వాహకులకు ఆర్డీవో ఆదేశం



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: తూప్రాన్ ఆర్ డి ఓ కార్యాలయం లో డివిజన్ పరిధిలోని రైస్ మిల్లర్లతో, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు , మరియు మరియు లారీ కాంట్రాక్టర్ లతో తూప్రాన్ ఆర్ డి జయ చంద్రా రెడ్డి సమావేశం నిర్వచించారు.ఇట్టి సమావేశం లో ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్ళు ఇంకా మొదలు కానీ కేంద్రాలలో కొనుగోళ్ళు తక్షణమే మొదలు పెట్టాలని ఆదేశించారు, కొనుగోళ్ళు అయిన వెంటనే, ట్యాబ్ ఎంట్రీ చేసి లారీ లొ లోడ్ చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు వచ్చిన ధాన్యం లోడ్ ను వెంటనే లోడ్ దించుకోవాలని, లోడ్ దింపిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలిచ్చారు, అలాగే లారీ కాంట్రాక్టర్లు లారీ లను ఎప్పటికప్పుడు ఇబ్బంది లేకుండా సెంటర్ల వద్ద ఉంచాలని లారీ కాంట్రార్లకు చెప్పడం జరిగింది . లారీలు అందుబాటు లో లేనప్పుడు ట్రాక్టర్ లు , ల ద్వారా ధాన్యం రవాణా చేస్తే అట్టి వాహన యజమానులకు ప్రతి ఆదివారము కిరాయి చెల్లించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లను ఆర్డీవో ఆదేశించారు. ఇట్టి సమావేశం లో డివిజన్ లోని తహసీల్దార్, ఐకెపి, సింగిల్ విండో సొసైటీ సీఈవో లు, రైస్ మిల్లర్ లు అందరూ కూడా హాజరయ్యారు.

# సమయపాలన పాటించని మనోహరాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్

- 11:30 కడుస్తున్నప్పటికీ కానరాని రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ కుర్చీ కాళీ....



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్: వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఉదయం 11:30 కదుతున్నప్పటికీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ రాకపోవడంతో పలువురు ప్రజా సంఘాలు ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలువురు ప్రజాసంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ పటాన్చెరు నుండి కారులో గత నాలుగు సంవత్సరాల నుండి అప్ అండ్ డౌన్ చేయడం జరుగుతుందని, ఎప్పుడు చూసినా ఎక్కడో ఉంటాడని మీడియాతో ప్రజా సంఘాలు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల్లో ముఖం మీద వెళ్లకుండా ఆఫీసులో కూడా కొన్ని పంచారామాలు నిర్వహించిన ఘటనలు ఉన్నాయని, పంచనామాల పేరిట సమయానికి ఆఫీస్ కార్యాలయానికి రాకపోవడం, పలు పంచనామాల్లో అక్రమ వసూలు, పై కలెక్టర్ విజిలెన్స్ అధికారులు ఎంక్వయిరీ నిర్వహించాలని పలువురు ప్రజలు మీడియాతో తెలిపారు. రెవిన్ ఇన్స్పెక్టర్ దీక్షిత్ ని వివరణ కోరగా మనోహరాబాద్ మండలంలోని ఒక గ్రామంలో పంచనామ నిర్వహించడం జరిగిందని మీడియాతో తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

29 మంగళవారం,ఏప్రిల్,2025

# వేసవి కాలము దొంగలతో జాగ్రత్త

● ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం

● అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి,

● జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్



మెదక్ బ్యూరో/నగర నిజం: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలం సెలవులు ప్రారంభం అయినవి పెళ్లి ముహూర్తాలు, మరియు స్నేహితులతో మరియు ఫ్యామిలీ మెంబర్స్ తో అంతా టూర్ ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇదే అదునుగా దొంగతనాలకు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.దొంగతనాల నియంత్రణ కోసం జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు. ఇంటి బయట, డాబాల పైన పడుకునేవారు మెడలో నగలని జాగ్రత్తగా పెట్టుకోండి మరియు ఇంటిలో బంగారు ఆభరణాలు ఉంచకండి.బసుల్లో ప్రయాణాలలో మీ బ్యాగ్ను మీ పైన ఉంచుకొని గట్టిగపట్టుకొని వెంట అంటిపెట్టుకోండి, గుర్తు తెలియని వ్యక్తులు తిను బండరాలు, కూల్డ్రింక్స్ లాంటివి ఇస్తే తినకండి తీసుకోకండి. మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకండి వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం. బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద కానీ, ఇంట్లో కానీ పెట్టి వెళ్లవద్దు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి గేటు బయట గొళ్ళెం పెట్టకండి.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి.బయట గేటుకు లోపల నుంచి తాళం వేయండి. బయటకు వెళ్ళేపుడు ఇంట్లో మరియు బయట లైట్ వేసి ఉంచండి. పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి. నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించుకోండి. మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి. ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది. మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుంది. మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలి. మరియు మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది. మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయకండి. మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి

# పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాల్సిందే -కొడిగంటి చంద్రారెడ్డి

● కాశ్మీర్ లో ఉగ్రవాదుల ఘాతుకాన్ని తీవ్రంగా ఖండించిన చంద్రారెడ్డి

● కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(నగరనిజం ప్రతినిధి):కాశ్మీర్ లోని పెహల్గావ్ లో అమాయకులైన టూరిస్టులను పొట్టన బెట్టుకున్న కాశ్మీర్ తీవ్రవాదులకు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. భూతల స్వర్గం కాశ్మీర్ లో నరమేధం సృష్టించడానికి కారణమైన పాకిస్తాన్ పై సైతం కేంద్రం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ లోని పెహల్గావ్ లో అమాయకులైన పర్యాటకులపై మారణకాండ సృష్టించడం క్షమించరాని నేరం అన్నారు. టెర్రరిస్టుల దుశ్చర్యతో కాశ్మీర్ లో టూరిస్టులపై ఆధారపడి జీవించే వందలాది కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. టెర్రరిస్టుల ఘాతుకాన్ని కాశ్మీరులు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని కొడిగంటి చంద్రారెడ్డి గుర్తు చేశారు. హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకొని టెర్రరిస్టులు దాడులకు పాల్పడడం అత్యంత హేయనీయమన్నారు. ఈ అమానుష ఘటనను దేశవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని చంద్రారెడ్డి గుర్తు చేశారు. దేశంలోని హిందువులపై టెర్రరిస్టులు జరిపిన దాడిని కేంద్రం తీవ్రంగా పరిగణించాలని ఆయన నొక్కి చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కాశ్మీర్ లో ఘాతుకానికి పాల్పడ్డ టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని కొడిగంటి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. టెర్రరిస్టులతో పాటు వారిని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వానికి బాసటగా నిలుస్తాయని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రధానంగా కాళ్ల పారాణి కూడా ఆరకముందే నవ వధువులు తమ మాంగల్యాన్ని కోల్పోవడం విచారకరమన్నారు.

● పిఓకే ను స్వాధీనం చేసుకోవాలి -కొడిగంటి చంద్రారెడ్డి

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి అంతం పలకాలంటే కేంద్ర ప్రభుత్వం పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కొడిగంటి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగాన్ని ఉపయోగించుకుంటూ పాకిస్తాన్ టెర్రరిస్టులను తయారు చేస్తోందని ఆయన మండిపడ్డారు. కాశ్మీర్ లోని పెహల్గావ్ లో టెర్రరిస్టులు సాగించిన మారణకాండను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాలని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ కు తగిన రీతిలో బుద్ధి చెప్పాలి అంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కొడిగంటి చంద్రారెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. మరోవైపు కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు చంద్రారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కుంట్లూరు గుడిసె బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి - నర్రా గిరి

● అబ్దుల్లాపూర్మెట్ లోని కుంట్లూరు వద్ద అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గుడిసె బాధితులను

● పరామర్శించిన సీపీఐ కార్యదర్శి నర్రా గిరి

గుడిసెల దగ్ధం కేసు పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్





రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం అబ్దుల్లాపూర్ పరిధిలోని కుంట్లూరులో గుడిసెలు అగ్నికి ఆహుతి అయిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని శంషాబాద్ మండల్ సీపీఐ కార్యదర్శి నర్రాగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడిసెలు దగ్ధమైన కేసులో సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్ మండలం అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని కుంట్లూరు లో ఇటీవల అగ్ని ప్రమాదంలో గుడిసెలు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం నాడు శంషాబాద్ మండలం సీపీఐ కార్యదర్శి నర్రా గిరి తో పాటు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి , జిల్లా అధ్యక్షురాలు అరుణ, శంషాబాద్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి నవనీత, పార్టీ సీనియర్ నాయకులు సుజాత, దేవమ్మ, చందన, క్రాంతి, సుభద్ర తదితర నాయకులు సోమవారం నాడు కుంట్లూరు ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఐ శంషాబాద్ మండలం కార్యదర్శి నర్రాగిరి.... కుంట్లూరులో ఎవరో ఉద్దేశ్య పూర్వకంగానే పేదల గుడిసెలను తగలబెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు అగ్ని ప్రమాదం ఘటనలో సర్వం కోల్పోయిన కుంట్లూరు గుడిసె బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలని నర్రాగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుడిసెలు కాలిపోవడంతో బాధితులు రోడ్డున పడ్డారని, కనీసం తినడానికి తిండి కూడా లేక ఆకలితో అలమటిస్తున్నారని నర్రా గిరి ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నగరం నిజం ఎఫెక్ట్....







కంకర వేశారు.... రోడ్డు వేయడం మరిచారు

● పెద్ద గోల్కొండ లో కంకర రోడ్డుతో వాహనదారుల అవస్థలు

05 Apr 2025 - Page 9

www.nagaranijam.com





● పెద్ద గోల్కొండ -నాగారం రోడ్డు నిర్మాణం పూర్తి

● కంకర వేశారు... రోడ్డు వేయడం మరిచారు అనే శీర్షికతో నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ● అధికారుల స్పందన బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి

● గ్రామస్తుల సంతోషం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(నగరనిజం ప్రతినిధి):"కంకర వేశారు... రోడ్డు వేయడం మరిచారు" అనే శీర్షికతో నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి స్పందించిన అధికారులు.... శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ - నాగారం గ్రామాల మధ్యలో బిటి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. మరోవైపు నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించి అధికారులు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు చౌరస్తా నుండి నాగారం మీదుగా తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి నెలలు గడుస్తున్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. రోడ్డు నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కంకర పరిచి చేతులు దులుపుకున్నారు. దీంతో కంకర రోడ్డుపై రాకపోకలు సాగించడానికి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై కంకర తేలడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏ వాహనం టైరు నుండి కంకర రాళ్లు ఎగిరి వచ్చి తగులుతాయోనని స్థానిక ప్రజలు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద గోల్కొండ –నాగారం గ్రామాల మధ్యన అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇటీవల "కంకర వేశారు.... రోడ్డు వేయడం మరిచారు"అనే శీర్షికతో నగర నిజం దినపత్రికలో ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం విషయం తెలిసిందే. ఈ ప్రత్యేక కథనానికి స్పందించిన అధికారులు... పెద్ద గోల్కొండ –నాగారం గ్రామాల మధ్యన అర్ధాంతరంగా నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు.

● గ్రామస్తుల హర్షం

నగర నిజం దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి స్పందించి అధికారులు పెద్ద గోల్కొండ – నాగారం గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ జన్మదిన సందర్భంగా పూలమాలలతో శామలతో ఘనంగా సన్మానించిన చేగుర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 28 నగర నిజం నందిగమ మండల పరిధిలోని చేగూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ జన్మదిన సందర్భంగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ సర్పంచులు జట్ట కుమార్ , బండి నీలమ్మ రాజు, సింగిల్ విండో డైరెక్టర్లు బండి మల్లేష్, జాలగూడెం అనిత సాములయ్య , ఆర్ శివ కృష్ణ గౌడ్, బంటారం మల్లేష్ గౌడ్, సురేష్ గౌడ్, ఎల్ రవి గౌడ్, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు దేవుడు కృపతో చల్లగా ఉండాలని కోరారు నూరేండ్లు చల్లగా ఉండాలని గ్రామస్తులు తెలిపారు గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు, భారీ ఎత్తున మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఉపసర్పంచ్ కుమార్ గౌడ్, మరియు చేగూర్ గ్రామస్తులు బంటారం శ్రీనివాస్ గౌడ్, మరికల్ పాండు గౌడ్, ఎం కుమార్ గౌడ్, వి శేఖర్ చారి, ఆర్ విజయ్ గౌడ్, మల్లేష్ గౌడ్, మరికల్ ప్రశాంత్ గౌడ్, ఆర్ ప్రభాకర్ గౌడ్, బండి రమేష్, ఆర్ కే కుమార్, బి శ్రీకాంత్ గౌడ్, గారెల జంగయ్య గారెల గోపాల్, మంకాల శ్రీను, రవి నాయక్, రాము నాయక్, గోస్తి శరత్, రవీందర్, ఎల్లికట్టె సురేష్, మాదారం హరికృష్ణ గౌడ్, అభిలాష్ గౌడ్, పి నరేందర్, మైనార్టీ నాయకులు ఎండి కాజా, ఖదీర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో/నగర నిజం: గజ్వేల్ : 2 రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ వర్గల్ మండలంలోని శాకారం గ్రామంలో గల TGR గార్డెన్స్ లో భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.**

# విద్యార్థులు చదువు, క్రీడలపై దృష్టి సారించాలి

● సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్

● కబడ్డీ టోర్నీలో విజేతగా నిలిచిన సిద్దార్థ కళాశాల జట్టు



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 ( నగరనిజం) : విద్యార్థులు చదువు, క్రీడలపై దృష్టి సారించాలని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ సూచించారు. కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నీలో సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు చదువ ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. జీవితంలో చదువులో సగభాగం క్రీడలు చేసుకోవాలన్నారు. క్రీడా,సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని కోరారు. టోర్నీ ఆద్యంతం ఓటమి లేని జట్టుగా టోర్నీ గెలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలు ఆడటం వల్ల అనేక రుగ్మతలు తొలగిపోతాయని పేర్కొన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని చెప్పారు. అందుకే క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. అనంతరం విజేతగా నిలిచిన జట్టును ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేకర్ బాబూ, డైరెక్టర్ భగత్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, హెచ్ఓడీ సతీష్ గౌడ్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ



వనస్థలిపురం /నగరనిజం: వనస్థలిపురం డివిజన్‌లోని ప్రశాంత్ నగర్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లో పహాల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రత్యేక నిరసన కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కమ్యూనిటీ హాల్ వద్ద ప్రారంభమై వనస్థలిపురం పన్నామ గోడౌన్ ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా కొనసాగింది. మహిళలు, యువకులు, కాలనీ పెద్దలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత దేశ సమగ్రతకు మద్దతుగా నినాదాలు చేశారు.ర్యాలీ ముగిసిన అనంతరం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకులకు నివాళులు అర్పించారు. ఆందోళన వ్యక్తం చేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే భూతాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ జాతీయ భద్రతను ప్రోత్సహించాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అమాయకులపై దాడులు మానవత్వానికి తాకిడి చేస్తున్నాయని, అందరం ఐక్యంగా స్పందించాలని సూచించారు.కాలనీ వాసులు కూడా పెద్ద ఎత్తున హాజరై ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ తమ మనోభావాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బాలాజీ నాథ్, జనరల్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, కాలనీ పెద్దలు యుగంధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, పద్మా రెడ్డి, భుజంగారెడ్డి, మహిళా మండలి సభ్యులు కృష్ణకుమారి, సుకృత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ప్రారంభం





ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని పక్కన ఉన్నటువంటి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమ్మర్ మేళా 2025 అండర్ వాటర్ ఫిష్ టన్నల్ ఎగ్జిబిషన్ ఏప్రిల్ 25 నుండి జూన్ వరకు కొనసాగనున్నది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ మోయిన్ అలీ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో షాపింగ్, అమ్యూజ్మెంట్స్, ఫుడ్ కోర్ట్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. టైమింగ్స్ వచ్చేసి సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఉంటాయని అన్నారు. మూడు నాలుగు, సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఎంట్రీ ఉంటుందని అన్నారు. 15 అమ్యూజ్మెంట్స్ రైట్స్ ఉన్నాయని, 150 వరకు స్టాల్స్ ఉన్నాయని అన్నారు. అమెజాన్ ఫ్రెష్ వాటర్ ఫిష్ టన్నల్ ఏర్పాటు చేశామని అందులో 300 రకాల చేపలను ప్రదర్శిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకునేది 60 కిలోల అతిపెద్ద ఎరోపామ చేపను ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ మొత్తం 24 గంటలు సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఇందులో దొరికే ప్రతి ఐటమ్ చాలా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ సమ్మర్ వెకేషన్ లో కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ సందడి చేయాలని సూచించారు. మరిన్ని వివరాల కొరకు 8686864772 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఫార్మ్స్‌లో సేంద్రియ పద్ధతిలో పండించబడిన చెరుకు, తాజా చెరుకు రసం లభ్యం








ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ నుండి మన్సురాబాద్ చౌరస్తా వెళ్లే దారిలో కెసిఎన్ ఫ్రెష్ ఎదురుగా ప్రొప్రైటర్లు శ్రీకాంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఫార్మ్స్ లో సేంద్రియ పద్ధతిలో పండించిన చెరుకు, అలాగే అక్కడే తయారుచేసి అందించబడుతున్న తాజా చెరుకు రసం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద మిర్యాలగూడ కామారెడ్డి పల్లి లోని తమ వ్యవసాయ క్షేత్రం నుండి సేంద్రియ పద్ధతిలో పండించబడిన చెరుకు అందుబాటు ధరల్లో సరికొత్త రుచితో, ఫ్రెష్ గా లభిస్తాయని అన్నారు. చెరుకు ఆర్డర్లపై అందిస్తామని అలాగే ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి చెరుకు రసం విక్రయిస్తున్నామని తెలిపారు. నో ఐస్ నో షుగర్ ఎలాంటి మిశ్రమాలు లేకుండా ప్యూర్ చెరుకు రసం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం అందరికీ ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ పద్ధతిలో తయారుచేసిన చెరుకు రసం అందించడమేనని అన్నారు. ముఖ్యంగా ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది అని తెలిపారు. ఇదొక ఆరోగ్య సంజీవిని మానవ అమృతం అని అన్నారు. త్వరలో స్విగ్గి, జొమాటో ద్వారా కూడా చెరుకు రసం పంపిస్తామని అన్నారు. కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మరిన్ని వివరాల కొరకు 9848483283, 9848284452 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఎట్టకేలకు ఫూలే సినిమా థియేటర్లలో విడుదల పట్ల హర్షం

**• బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు రాష్ట్ర సహాయ కార్య దర్శులు బొడ్డుపల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామిల హర్షాతిరేకం**



నాగోల్ /నగర నిజం: ఈ సందర్భంగా వారు నాగోల్ లోని ప్రజాసంఘాల కార్యాలయం ఎస్.ఎ డాంగే భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ...అన్ని అడ్డంకులను అధిగమించిన తర్వాత భారతదేశం అంతటా. కొన్ని సన్నివేశాలకు సంబంధించి బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాల మేరకు సి.బి ఎఫ్.సి దాదాపు 30 నిమిషాల సినిమాను కట్ చేసిందని మహాత్మా జోతిరావు ఫూలే, సావిత్రీబాయి ఫూలే ప్రారంభించిన సంఘ సంస్కరణ చరిత్ర నిజంగా ప్రశంసించదగినదని కట్స్ తర్వాత కూడా సినిమా అద్భుతంగా చూడదగ్గదిగా ఉందని దర్శకుడు అద్భుతంగా తీర్చిదిద్దారని. వ్యర్థ పదార్థాలతో మభ్యపెట్టి ఆడపిల్లను చక్రాల బండిలో పాఠశాలకు తీసుకురావడం వంటి కొన్ని సన్నివేశాలు సినిమా వ్యతిరేకుల హృదయాలను తాకాయని బ్రాహ్మణ పూజారి లేకుండా సత్య శోధక్ సమాజ్ జరిపిన వివాహాలను సమర్థించే కోర్టు సన్నివేశం వీక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉందని భార్యాభర్తల సంబంధాన్ని వర్ణించే ఈ పాట అసాధారణమైనదని ప్రేక్షకులు అద్భుతమైన ఫూలే జంట గురించి ఆలోచిస్తూ థియేటర్ నుండి బయటకు వస్తున్నారని. మొత్తం మీద అణగారిన వర్గాల అభ్యున్నతికి ఫూలే దంపతులు సమాజానికి చేసిన అమూల్యమైన సహకారం, బాలికల విద్య, అంటరాని పిల్లలకు పాఠశాలలు, రైతుల సమస్యలు, శిశువులు, వితంతువులను రక్షించడం అతని ఇంటి నుండి నీరు అందించడం ద్వారా అంటరానితనాన్ని తొలగించడం చాలా చక్కగా చిత్రీకరించబడ్డాయని అన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే ఈ సినిమా తీసిన దర్శక, నిర్మాతలకు అభినందనలు. తెలియజేస్తున్నామని ఇది ఒక మాస్టర్ పీస్, దానిని వెండితెరపై చూడాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆదరించాలని వారు కోరారు. హైదరాబాద్‌లో ఇది పివిఆర్, ఐనాక్స్ కాచిగూడ, పంజాగుట్ట, అత్తాపూర్‌లో విడుదల చేయబడిందని వారు పేర్కొన్నారు.

# జూనియర్ ఇంటర్మీడియట్ మొదటి ఫలితాలలో సంగారెడ్డి డిస్టిక్ రుద్రారం బ్రాంచ్ శ్రీ చైతన్య కళాశాల

## విద్యార్థి కాకానగరి పూజ స్టేట్ 2 ర్యాంక్



మొయినాబాద్ మున్సిపాలిటీ ఏప్రిల్ 28 (నగర నిజం)ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో సంగారెడ్డి డిస్టిక్ రుద్రారం బ్రాంచ్ శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని పూజ స్టేట్ 2 ర్యాంక్ సత్తా చాటింది శ్రీ చైతన్య కళాశాల విద్యార్థిని కాకానగరి పూజ సత్తా చాటింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయి లోనే సెకండ్ ర్యాంకు సాధించింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది. రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థినిని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కాకానగరి కృష్ణ గౌడ్, సుమలత, కూతురు పూజ ను పలువురు అభినందించారు.

౧-

# హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్



హయత్ నగర్/ నగరనిజం: హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా స్థానిక న్యాయవాది బండి నరేష్ ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఆధ్వర్యంలో, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఈసీ కమిటీ నిర్వహించిన సమావేశంలో పోటీ చేసిన అభ్యర్థుల మధ్య డ్రా తీసి ఎంపిక చేసినట్లు బార్ కౌన్సిల్ సెక్రటరీ వి నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.బండి నరేష్ గెలుపు సందర్భంగా హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా బొడ్డు బిక్షపతి గౌడ్ అభినందనలు తెలిపారు. తన పదవీకాలంలో బండి నరేష్ హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని, న్యాయవాదులకు ఎల్లవేళలా సేవలు అందించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసెవాసులను ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు



హయత్ నగర్/ నగరనిజం: తేది:26/04/2025 రోజు మధ్యాహ్నం 12:50 గంటల సమయం లో భూ పోరాట కేంద్రం రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్ -3 లో గుడిసెల్లో ఆకస్మికంగా మంటలు చెలరేగి సుమారుగా 200 గుడిసెలు కాలి బూడిదగా మారాయి అక్కడ ఉన్న వాళ్ళు అందరు కూడా పనులకు వెళ్ళటం వలన వారి సర్వం అన్ని కూడా కోల్పోయారు, వారికి ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం, నివాసయోగ్యత కోసం విద్యుత్ మరియు మంచి నీరు సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు దానికి సానుకూలంగా మాట్లాడినట్టు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి, సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్, మరియు కేతరాజు నర్సింహా, పొన్నాల యాదగిరి, అరుణ,నవనిత మధు, సక్క నాయక్, సైదులు, నిరంజన్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE